# Eenadu

# 19 సీటీఓ పోస్టుల భర్తీకి పచ్చజెండా

## టీఎస్‌పీఎస్సీ ద్వారా నియామకాలు

ఈనాడు, హైదరాబాద్: వాణిజ్య పన్నుల శాఖలో 19 వాణిజ్య పన్నుల అధికారుల(సీటీఓ) భర్తీకి తెలంగాణ ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ ఖాళీలను టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీ చేస్తారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శికి ఆర్థికశాఖ విన్నవించింది. ఖాళీల వివరాలు, రోస్టర్ పాయింట్లు, అర్హతలు తదితర వివరాలను అందజేయాలని వాణిజ్యశాఖకు ప్రభుత్వం సూచించింది.